సామాన్యుడి ఆయుధం
ప్రజల అస్త్రం
T/AP/2024/0304/1072/41
తెలుగు దినపత్రిక
ANDHRA PRADESH
పేజీలు : 8
prajalaastram999@gmail.com

విలేకరులు కావలెను..

అస్త్రం తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ ఇన్చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను.. సీనియర్ రిపోర్టర్స్ కి ప్రాధాన్యత ఇవ్వబడును.. మరిన్ని వివరాలకు సంప్రదించండి.

ఎడిటర్. 89193 45606

ప్రచురణ: ఆంధ్రప్రదేశ్ సంపుటి: 1 సంచిక: 313 పేజీలు: 6 మంగళవారం 1-4-2025 వెల: 5/రూ -



# సీబీజీ ప్లాంటుకు తొలి అడుగు

## రేపు కనిగిరిలో లోకేశ్, అనంత్ అంబానీ శంకుస్థాపన

## రాష్ట్రవ్యాప్తంగా 500 సీబీజీ ప్లాంట్లు: గొట్టిపాటి

అమరావతి, రిలయన్స్ గ్రీన్ ఎనర్జీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో కంప్రెస్డ్ బయో గ్యాస్ (సీబీజీ) ప్లాంట్ల ఏర్పాటులో కీలక ముందడుగు పడనుంది. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు కానున్న 500 సీబీజీ ప్లాంట్లలో భాగంగా మొదటి దానికి బుధవారం శంకుస్థాపన జరగనుంది. ప్రకాశం జిల్లా కనిగిరి ప్రాంతంలో స్థాపించనున్న తొలి సీబీజీ ప్లాంటుకు మంత్రి నారా లోకేశ్‌తో కలిసి రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ తనయుడు అనంత్ అంబానీ ఈ నెల 2న శంకుస్థాపన చేయనున్నారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సోమవారం వెల్లడించారు. ప్రకాశం జిల్లా పీసీపల్లి మండలం దివాకరపల్లి సమీపంలో బుధవారం భూమిపూజ చేయనున్న ప్లాంట్ ప్రాంతాన్ని ఆయన సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మంత్రి విలేకరులతో మాట్లాడుతూ.. రిలయన్స్ గ్రీన్ ఎనర్జీ రాష్ట్రవ్యాప్తంగా 500 సీబీజీ ప్లాంట్లు స్థాపించనుందని, వీటి కోసం ఆ సంస్థ ప్రైవేటు భూములను లీజుకు సేకరిస్తుందనిద మంత్రి తెలిపారు. ఈ క్రమంలో బీడు భూములను కూడా లీజుకు తీసుకోవడం వల్ల రైతులకు ఆర్థికంగా మేలు

మిగతా 2లో

# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ తొలి జీసీసీ



## ఈ సంవత్సరం చివరికల్లా ప్రారంభం

## నాలుగేళ్లలో 2,300 ఉద్యోగాల కల్పన

## సీఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

హైదరాబాద్: అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక సంస్థ 'వాన్‌గార్డ్' తొలిసారిగా భారతదేశంలో అంతర్జాతీయ సామర్థ్య కేంద్రం (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనుంది. ఈ ఏడాది చివరిలోగా ఈ కేంద్రాన్ని హైదరాబాద్‌లో ఏర్పాటు చేయనున్నట్లు.. రానున్న నాలుగేళ్లలో 2,300 మందికి ఉపాధి కల్పించనున్నట్లు ప్రకటించింది, వాన్‌గార్డ్ దాదాపు ఐదు కోట్ల మంది పెట్టుబడిదారులతో సుమారు 10.4 ట్రిలియన్ డాలర్ల సంస్థగా కొనసాగుతోంది. వాన్‌గార్డ్ సీఈవో సలీం రాంజీ, ఐటీ డివిజన్ సీఈవో, ఎండీ నితిన్ టాండన్, మానవ వనరుల ప్రధానాధికారి జాన్ కౌచర్, జీసీసీ–ఇండియా

- మిగతా 2వ పేజీలో


# హెచ్‌సీఏ, ఎస్ఆర్‌హెచ్ వివాదం.. సీఎం సీరియస్

విజిలెన్స్ విచారణకు ఆదేశం.. విచారణాధికారిగా కొత్తకోట

ఎస్ఆర్‌హెచ్‌ను వేధిస్తే సహించేది లేదని సీఎం హెచ్చరిక

ఉచితంగా కాదు.. డబ్బులకే అడిగాం.. హెచ్‌సీఏ వెల్లడి

ఇచ్చిన హామీని ఎస్ఆర్‌హెచ్ నిలబెట్టుకోలేదని ఆరోపణ



2లో

# మయన్మార్‌పై మరో పిడుగు!

నేటి నుంచి భారీ వర్షాలు

భూకంప ప్రభావిత ప్రాంతాల్లో ఇళ్లు కోల్పోయిన వారికి ఇక్కట్లే

సహాయక చర్యలకూ ఆటంకాలు

2లో

# హెచ్‌సీయూ పోరాటానికి బీఆర్ఎస్ మద్దతు

## ఇద్దరు విద్యార్థుల ఆచూకీని సర్కార్ బయటపెట్టాలి

## ఈ అంశంపై రాహుల్ స్పందించాలి: కేటీఆర్

హైదరాబాద్:"నువ్వు ప్రతిపక్షంలో ఉన్నపుడు ప్రభుత్వ ఆస్తులు అమ్ముకుంటే భవిష్యత్ తరాలకు స్మశానాలకు కూడా జాగలు ఉండవన్నావు కదా.. మరిప్పుడు ప్రభుత్వ భూములు అమ్ముతూ.. నువ్వు చేస్తున్నదేంటి రేవంత్‌రెడ్డీ" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్ సెంట్రల్



2లో



# బ్రాండ్ బాబుతో పాటు బ్రాండ్ విశాఖ కూడా తిరిగొచ్చింది!

10నెలల్లోనే రాష్ట్రానికి రూ. 8లక్షల కోట్ల పెట్టుబడులు

ఎపి ఆర్థికాభివృద్ధిలో విశాఖ నగరం గుండెకాయ లాంటిది

విశాఖ నగరాన్ని ఎకనమిక్ పవర్ హౌస్ గా తీర్చిదిద్దుతాం

దేశంలో 5వ అతిపెద్ద ఆర్థికనగరంగా విశాఖ మహానగరం

తాజ్ – వరుణ్ బే శాండ్స్ హోటల్ కు మంత్రి లోకేష్ శంకుస్థాపన

విశాఖపట్నం: అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: బ్రాండ్ "బాబు" తిరిగి వచ్చాడుద దాంతోపాటు బ్రాండ్ వైజాగ్ తిరిగొచ్చింది... ఒక ప్రభుత్వంగా బ్రాండ్ వైజాగ్‌ను పునరుద్ధరించాలని మేము నిశ్చయించుకున్నాం. గత 10నెలల చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రజాప్రభుత్వంలో పరిశ్రమదారుల్లో విశ్వాసాన్ని పెంపొందించి, రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టగలిగాం, వ్యాపార అనుకూలమైన వాతావరణాన్ని సృష్టించి,

# కాంగ్రెస్ హామీల అమలుపై చేతులెత్తేసింది



## ఎక్కడికక్కడ ఆ పార్టీ నేతలను నిలదీద్దాం

## కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

హైదరాబాద్,: రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పార్టీ వెన్నుపోటు పొడిచిందని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చేతులెత్తేసిందని ఆరోపించారు. ఆరు గ్యారంటీలు, హామీల అమలు కోసం కాంగ్రెసపై ఒత్తిడి తీసుకురావాలని, ఆ పార్టీ నేతలను

మిగతా 2లో



2లో

# ట్రంప్ టారిఫ్‌ల టెన్షన్!

రేపే డెడ్‌లైన్.. ఎగుమతిదారుల్లో అయోమయం

రంగాలవారీ వడ్డింపా.. విడివిడిగా ఉత్పత్తుల మీదా అని ఆందోళన

నాలుగు స్థాయిల్లో టారిఫ్‌ల ప్రభావం ఉండొచ్చని అంచనా

వాయిదా వేసే అవకాశం ఉందని ఆశాభావం

భారత్–అమెరికా ద్వైపాక్షిక వాణిజ్యం 119.71 బిలియన్ డాలర్లు

న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ప్రతీకార టారిఫ్‌ల అమలుకు డెడ్‌లైన్ అయిన ఏప్రిల్ 2 దగ్గరపడటంతో ఎగుమతి సంస్థల్లో గుబులు, గందరగోళం నెలకొంది. ఏయే రంగాలపై ఎంతెంత వేస్తారు, ఏయే రంగాలను వదిలేస్తారు అనే అంశాలపై అందరిలోనూ అయోమయం నెలకొంది. వాణిజ్య ఒప్పందాలపై సంప్రదింపులు జరిపే దేశాల జాబితాలో భారత్‌ని కూడా అమెరికా చేర్చడంతో ... టారిఫ్‌లపై బేరసారాలు చేసేందుకు అవకాశం దొరకవచ్చని, కొన్నాళ్లయినా సుంకాలు వాయిదా పడొచ్చేమోనని ఆశాభావం

ప్రజల అస్త్రం

మంగళవారం
1-4-2025

# మయన్మార్‌పై మరో పిడుగు!



నేపిదా(మయన్మార్), మార్చి 31: భూప్రకోపానికి గురైన మయన్మార్‌పై ఇప్పుడు మరో పిడుగు పడనుందని వాతావరణ శాఖ హెచ్చరించింది.. బంగాళాఖాతంలో గల్ఫ్ ఆఫ్ మర్తబాన్‌కు సమీపంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా.. ఏప్రిల్ 1 నుంచి మయన్మార్ వ్యాప్తంగా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు తెలిపింది. ఇప్పటికే భూకంపం ప్రభావం దేశవ్యాప్తంగా ఉండడం.. 60%-%70% ఇళ్లు, ఆస్పత్రులు, ప్రార్థన మందిరాలు, మఠాలు దెబ్బతినగా.. పునరావాస కేంద్రాలు లేక.. పౌరులు ఆరుబయటే ఉంటున్నారు. ఈ పరిస్థితుల్లో భారీ వర్షాలు కురిస్తే.. భూకంప బాధితుల పరిస్థితి గోరుచుట్టుపై రోకటిపోటుగా మారే ప్రమాదముందనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సహాయక చర్యలకు కూడా భారీ వర్షాలు ఆటంకంగా మారే ప్రమాదముంది. భూకంప ప్రభావిత ప్రాంతాలైన ముయి, ఖోట్సాంగ్ మినహా.. సికాయ్, మాంటాలే, నాంగ్, పఖో, షామ్ ప్రావిన్సుల్లో సోమవారం సాయంత్రం నుంచే వర్షాల ప్రభావం మొదలైందని మయన్మార్ విపత్తు నిర్వహణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఏప్రిల్ 4%-%6 తేదీల్లోనూ మరో అల్పపీడన సూచన ఉందని, అప్పుడు గల్ఫ్ ఆఫ్ థాయ్‌లాండ్ నుంచి గల్ఫ్ ఆఫ్ మర్తబాన్ వరకు భారీ నుంచి అతి భారీ వర్షాలుంటాయని మయన్మార్ వాతావరణ విభాగం అధికారి ఓవెన్ నై హెచ్చరించారు.

### సహాయానికి.. మిలటరీ అడ్డంకులు

భూకంప విధ్వంసం కవరేజీకి వచ్చే అంతర్జాతీయ మీడియాను నిషేధిస్తూ మయన్మార్ మిలటరీ సర్కారు(సైనిక మండలి) ప్రతినిధి జనరల్ ఝావో మ్యుంగ్‌థాంగ్ ఉత్తర్వులు జారీ జారీచేశారు. పలు అంతర్జాతీయ మీడియా సంస్థల నుంచి మిలటరీ ప్రభుత్వానికి అభ్యర్థనలు వచ్చాయని, అయితే.. విదేశీ మీడియా ప్రతినిధులకు ప్రస్తుతం సౌకర్యవంతమైన వసతులు లేవని, దాంతో ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన వివరించారు. కాగా.. రెండు వారాల కాల్పుల విరమణను ప్రకటించిన మిలటరీ సర్కారు.. రెబల్స్ ప్రాంతాల్లో వైమానిక దాడులను యథావిధిగా కొనసాగిస్తోంది. హెలికాప్టర్లు, డ్రోన్లతో జరిపిన దాడుల్లో పదుల సంఖ్యలో రెబల్స్ చనిపోయారని థాయ్‌లాండ్ కేంద్రంగా పనిచేస్తున్న మయన్మార్ మీడియా సంస్థలు కథనాలను ప్రచురించాయి. ఆస్పత్రులన్నీ భూకంప బాధితులతో నిండిపోగా.. మిలటరీ సర్కారు ఆంక్షలను విధిస్తోందని.. ఈ విధానం సరికాదంటూ ఐక్య రాజ్య సమితి(ఐరాస) ఆగ్రహం వ్యక్తం చేసింది. సహాయక బృందాలను అడ్డుకోవొద్దని కోరింది. స్కైవిల్లాలో భూకంప శిథిలాల కింద చిక్కుకున్న 29 ఏళ్ల ఓ గర్భిణి.. 12 గంటల పాటు మృత్యువుతో పోరాడింది. చైనా రెస్క్యూ బృందాలు ఈ ప్రాంతంలో సహాయక చర్యలు చేపట్టగా.. శనివారం రాత్రి ఆ గర్భిణి మూలుగు వినిపించడంతో జాగ్రత్తగా స్లాబును కట్ చేసి, ఆమెను కాపాడారు. మాండలేలోని 'గ్రేట్‌వాల్' హోటల్‌లో మరో గర్భిణిని మయన్మార్ అగ్నిమాపకశాఖ కాపాడింది. మరోవైపు, మాండలే సమీపంలోని బంగారు గనిలో 27 మృతదేహాలను వెలికి తీశామని పియర్స్ టౌన్‌షిప్ మిలటరీ కౌన్సిల్ అధికారులు చెప్పారు. భూకంప మరణాల సంఖ్య 3,034కు చేరుకుందని, థాయ్‌లాండ్ కేంద్రంగా పనిచేస్తున్న డెమోక్రాటిక్ వాయిస్ ఆఫ్ బర్మీస్(డీవీబీ) వెల్లడించింది. మాండలేలోని 11అంతస్తుల స్కైవిల్లా భవనం ఆరో అంతస్తులో 75 ఏళ్ల వయసున్న ఓ బామ్మ తన కొడుకు, కోడలు, ముగ్గురు మనవరాళ్లతో ఉంటోంది. శుక్రవారం నాటి భూకంపంతో ఆ భవనం కుప్పకూలిపోయింది. ఆ సమయంలో బామ్మ, ఆమె మనవరాళ్లు మాత్రమే ఫ్లాట్‌లో ఉన్నారు. శిథిలాలు మీదపడి రక్తపు గాయాలైనా.. ఆ బామ్మ భయపడలేదు. బయటకు వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా ఓ సుత్తి ఆమె చేతికి దొరికింది. దాన్ని మనవరాళ్లకు ఇచ్చి, గోడలను పగులగొట్టి.. బయటపడాలని సూచించింది. ఆ మనవరాళ్లు కష్టపడి ఓ రంధ్రం చేసి, బయటకు రాగలిగారు. అయితే.. ఆ రంధ్రం చిన్నదిగా ఉండడంతో బామ్మ మాత్రం బయటకు రాలేకపోయారు. అంతలో తదనంతర ప్రకంపనలతో శిథిలాలు మరింత కుంగాయి. అయితే.. బయటకు వచ్చిన ముగ్గురు మనవరాళ్లు సోమవారం రెస్క్యూ బృందాలను వెంట తీసుకొచ్చి, తమ బామ్మను కాపాడుకున్నారు.

# బ్రాండ్ బాబుతో పాటు బ్రాండ్ విశాఖ కూడా తిరిగొచ్చింది!

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రానికి పెద్దఎత్తున కంపెనీలను రప్పించగలిగామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. విశాఖ బీచ్ రోడ్డులో తాజ్ వరుణ్ గ్రూప్ ఆధ్వర్యాన వరణ్ బే శాండ్స్ పేరిట నూతనంగా నిర్మించతలపెట్టిన కొత్త అత్యాధునిక హెూటల్, ఆఫీస్ టవర్ కు మంత్రి లోకేష్ తల్లి భువనేశ్వరితో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ వైజాగ్ ఎల్లప్పుడూ మా హృదయానికి దగ్గరగా ఉంటుంది. ఈ నగరం కేవలం ఒక అందమైన తీరప్రాంతం మాత్రమే కాదు, తెలుగుదేశం పార్టీకి కంచుకోటలాంటిది. దశాబ్దాలుగా వైజాగ్ మాకు అండగా నిలిచింది. ప్రపంచస్థాయి పెట్టుబడి గమ్యస్థానంగా విశాఖను అభివృద్ధి చేసేందుకు మేము కట్టుబడి ఉన్నాం. నేటి ఈ కార్యక్రమం మా దార్శనికతకు నిదర్శనం. తాజ్ వరుణ్ గ్రూప్ అధినేతలు, గౌరవనీయ పరిశ్రమ ప్రముఖులు, ప్రభుత్వ అధికారులు, సోమవారం ఇక్కడకు వచ్చిన విశిష్ట అతిథులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు. గత పాలకులు విధ్వంసక విధానాలతో ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, వ్యాపార వాతావరణానికి అపారమైన నష్టాన్ని కలిగించారు. అప్పటి ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో ఎంతోమంది పెట్టుబడిదారులు పొరుగురాష్ట్రాలకు తరలివెళ్లారు. ప్రధాన ప్రాజెక్టులన్నీ నిలిచిపోయాయి. గత ప్రభుత్వ తిరోగమన విధానాలు ఆర్థిక స్తబ్దతకు దారితీశాయి. ఫలితంగా రాష్ట్రంలో గణనీయమైన పెట్టుబడులు పెట్టాలని ప్లాన్ చేసిన లులు వంటి



కంపెనీలు వెనక్కి వెళ్లిపోయాయి.

### ఇన్నొవేషన్, బిజినెస్ హబ్ గా తీర్చిదిద్దుతాం

అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో సైతం విశాఖ ప్రజలు మాకు అండగా నిలిచారు, 2019లో రాష్ట్రమంతటా ఎదురుగాలి వీచినా విశాఖలో మమ్మల్ని ఆదరించారు. చంద్రబాబునాయుడు ని 53రోజులు జైలులో నిర్బంధిచినపుడు పెద్దఎత్తున ఆందోళనలు చేపట్టారు. ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ అన్నది మా నినాదం. వరుణ్ గ్రూప్ నిర్మిస్తున్న ఐకానిక్ టవర్స్ కేవలం విశాఖకే ఐకానిక్ కాదు, యావత్ భారతదేశానికి ఐకానిక్ గా నిలవబోతోంది. గత అయిదేళ్లలో రాష్ట్రంలోని పారిశ్రామికవేత్తలతోపాటు విశాఖప్రజలు ఎంతో ఇబ్బందిపడ్డారు. తమ అధినేత చంద్రబాబునాయుడు రామతీర్థం వెళ్తుంటే డంపర్లు, టిప్పర్లు అడ్డుపెట్టారు. ఎయిర్ ఇండియా నుంచి త్వరలో రాష్ట్రానికి శుభవార్త రాబోతోంది. భారతదేశ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీలో విశాఖ రీజియన్ కీలకపాత్ర వహించబోతోంది. విశాఖను ఐటి హబ్ గా అభివృద్ధిచేసి, రాబోయే అయిదేళ్లలో యువతకు 5లక్షల ఉద్యోగాలు కల్పిస్తాం. అన్నింటికంటే ముఖ్యమైన ఇన్ ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, టూరిజం మంత్రి దుర్గేష్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. రాష్ట్రంలో రాబోయే 5ఏళ్లలో 50వేల హెూటల్ రూమ్ లు అందుబాటులో ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. విశాఖ నగరంలో అత్యాధునిక సౌకర్యాలతో వరల్డ్ క్లాస్ క్రికెట్ స్టేడియం ఇప్పటికే అందుబాటులో ఉంది. భోగాపురం ఎయిర్ పోర్టు త్వరలో పూర్తికాబోతోంది. దేశంలో 5వ అతిపెద్ద ఆర్థిక నగరంగా విశాఖపట్నం అవతరించబోతోంది.

### ఇన్నొవేషన్, బిజినెస్ హబ్ గా తీర్చిదిద్దుతాం

విశాఖనగరాన్ని ఆతిథ్యం, వాణిజ్యం, ఆవిష్కరణల కేంద్రంగా మార్చే మా ప్రయాణంలో తాజ్ వరుణ్ గ్రూప్ కొత్త పెట్టుబడి మరో మైలురాయిగా నిలుస్తుంది. ఈ ప్రాజెక్ట్ లో 500 కోట్ల సంయుక్త పెట్టుబడి రాష్ట్రానికి రానుంది. ఆంధ్రప్రదేశ్ లో ప్రీమియం హెూటల్, గ్రేడ్ ఏ ఆఫీస్ బ్లాక్ రెండూ కలిగి ఉన్న ఏకైక పెట్టుబడి ఇది. ఈ పరిణామం విశాఖ నగరం స్కైలైన్‌ను పునర్నిర్వచించడమేగాక లగ్జరీ, వ్యాపారం, ఆవిష్కరణలలో కొత్త ప్రమాణాలను నిర్దేశిస్తుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఫేజ్ 1లో 3,500 ప్రత్యక్ష ఉద్యోగాలు, అదనంగా 500 పరోక్ష ఉద్యోగాలను లభిస్తాయి. మన యువతకు జీవనోపాధి అవకాశాలు, వైజాగ్‌లో బలమైన ఆర్థిక వ్యవస్థకు పునాదికి దోహదపడుతుంది.

# సీబీజీ ప్లాంటుకు తొలి అడుగు

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతుందని వివరించారు. ఈ ప్లాంట్ల స్థాపనతో యువతకు ఉపాధి అవకాశాలూ దక్కుతాయని అన్నారు. రైతులు కౌలుకు ఇచ్చినా ఏటా రూ.4వేల నుంచి రూ.5వేలు కూడా దక్కని భూములను గుర్తించామని అన్నారు. ప్రభుత్వ భూములకు ఎకరాకు రూ.15వేలు, ప్రైవేటు భూములకు ఎకరాకు రూ.31 వేలు చెల్లిస్తుందని వివరించారు. ప్రస్తుతం కనిగిరి ప్రాంతంలో 100 టన్నుల సామర్థ్యంతో సీబీజీ ప్లాంటు నిర్మాణాన్ని చేపడుతుందని, త్వరలోనే గిద్దలూరు, మార్కాపురం, దర్శి, కొండపిలోనూ ఏర్పాటు చేస్తుందని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నామని మంత్రి వివరించారు. ఆయన వెంట కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ఉన్నారు.

# కాంగ్రెస్ హామీల అమలుపై చేతులెత్తేసింది

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడికక్కడ నిలదీయాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక సంస్థలు బలపడాలంటే... బీజేపీని గెలిపించాలన్న నినాదంతో స్థానిక ఎన్నికలకు వెళతామని ప్రకటించారు. బీజేపీ కార్యాలయంలో సోమవారం ఆ పార్టీ రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. ఏప్రిల్ 6న పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించాల్సిన కార్యక్రమాలు, ఏప్రిల్ 10, 11, 12 తేదీల్లో గావ్ ఛలో, బస్తీ చలో అభియాన్ కార్యక్రమాలు, స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమం ద్వారా కేంద్ర పథకాల లబ్ధిదారులతో సమావేశాలు, వన్ నేషన్ - వన్ ఎలక్షన్ జనజాగరణ కార్యక్రమాలపై చర్చించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా.. రెండు సీట్లను బీజేపీ గెలుచుకుందని గుర్తు చేశారు. బీజేపీ బలపడాలని, ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని, వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటురని పేర్కొన్నారు. జూన్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగే అవకాశం ఉందని కిషన్‌రెడ్డి వెల్లడించారు. కాగా, హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక బరిలో నిలవాలని బీజేపీ నేతలు నిర్ణయించారు. ఈ మేరకు మంగళవారం ఆ పరిధిలోని పార్టీ జిల్లా అధ్యక్షులతో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు.

# హెచ్‌సీయూ పోరాటానికి బీఆర్‌ఎస్ మద్దతు

(మొదటి పేజీ తరువాయి)

యూనివర్సిటీ విద్యార్థులు చేస్తున్న భూ పరిరక్షణ పోరాటానికి బీఆర్‌ఎస్ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో సోమవారం నిలుస్తుందని పేర్కొన్నారు. పలువురు హెచ్‌సీయూ సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి అక్కడి పరిస్థితులను వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ భూముల పరిరక్షణకు యూనివర్సిటీ విద్యార్థులు చూపుతున్న తెగువకు సెల్యూట్ చేస్తున్నానన్నారు. హెచ్‌సీయూలో ఇద్దరు విద్యార్థులను అరెస్టుచేసి జైలుకు పంపినట్లు చెబుతున్నారని, వారి ఆచూకీని ప్రభుత్వం బయటపెట్టాలని డిమాండ్ చేశారు. గతంలో హెచ్‌సీయూకు రెండు సార్లు వచ్చి వెళ్లిన రాహుల్‌గాంధీ.. ఇప్పుడు తాజా అంశంపైనా స్పందించాలని కోరారు. బీజేపీతోపాటు ఇతర రాజకీయ పార్టీలు తమ వైఖరిని వెల్లడించాలని డిమాండ్ చేశారు. హెచ్‌సీయూ మాజీ విద్యార్థులైన భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు... ఈ విషయమై ఎందుకు మాట్లాడడం లేదు? విద్యార్థుల తరపున నిలబడేందుకు వారి మనసు రావడం లేదా? అని నిలదీశారు. ఫ్యూచర్ సిటీ, ఫార్మా సిటీల్లో 45,000ఎకరాలు అందుబాటులో ఉన్నప్పటికీ.. 400 ఎకరాలపై ఎందుకింత దారుణంగా వ్యవహరిస్తున్నారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వందలాది బుల్డోజర్లతో అక్కడున్న చెట్లు, జంతువులను చంపి.. మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. .

# ట్రంప్ టారిఫ్‌ల టెన్షన్!

(మొదటి పేజీ తరువాయి)

నెలకొంది. ఈ నేపథ్యంలో టారిఫ్‌లు, ఏయే రంగాలపై ప్రభావం పడొచ్చనే అంశాలను ఒకసారి చూస్తే.. వివిధ దేశాలతో తమకున్న వాణిజ్య లోటును భర్తీ చేసుకునేందుకు వాటి నుంచి తమకు వచ్చే దిగుమతులపై అమెరికా సుంకాలను విధించడం / పెంచడం వంటి చర్యలు తీసుకునేందుకు ఉద్దేశించిన ప్రతిపాదన ఇది. అమెరికన్ ఉత్పత్తుల దిగుమతులపై ఇతర దేశాలు భారీగా సుంకాలు విధిస్తున్నాయని, అవరోధాలు ఏర్పరుస్తున్నాయనేది ట్రంప్ ఆరోపణ. దీని వల్ల 1 లక్ష కోట్ల డాలర్ల మేర వాణిజ్య లోటు ఉంటోందని, దీనితో అమెరికన్ పరిశ్రమలు, వర్కర్లపైనా ప్రతికూల ప్రభావం పడుతోందనేది ఆయన వాదన. 2021-%22 నుంచి 2023%-%24 మధ్య కాలంలో భారత్‌కు అమెరికా అతి పెద్ద వాణిజ్య భాగస్వామ్య దేశంగా ఉంది. భారత్ ఎగుమతుల్లో 18 శాతం, దిగుమతుల్లో 6.22 శాతం, అన్ని దేశాలతో ద్వైపాక్షిక వాణిజ్యంలో 10.73 శాతం వాటా అమెరికాది ఉంది.

# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ తొలి జీసీసీ

(మొదటి పేజీ తరువాయి)

వాన్‌గార్డ్ హెడ్ వెంకటేశ్ నటరాజన్‌లు సోమవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో భేటీ అయ్యారు. ముఖ్యమంత్రితోపాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఇతర ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో జరిగిన చర్చల అనంతరం వాన్‌గార్డ్ తన నిర్ణయాన్ని ప్రకటించింది. ప్రస్తుతం ప్రకటించిన ఈ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ఈ సంవత్సరం చివరి నాటికి నగరంలో పనిచేయడం ప్రారంభిస్తుందని ఆ సంస్థ సీఈవో ప్రకటించారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసే ఈ జీసీసీ ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేస్తుందని చెప్పారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ..హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి జీసీసీ గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారం అందిస్తామని కంపెనీ ప్రతినిధులకు సీఎం భరోసా ఇచ్చారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ టెక్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లకు అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందని సలీం రాంజీ తెలిపారు.

# హెచ్‌సీఏ, ఎస్‌ఆర్‌హెచ్ వివాదం.. సీఎం సీరియస్

హైదరాబాద్, : హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్(హెచ్‌సీఏ), సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎసఆర్‌హెచ్) యాజమాన్యం మధ్య నెలకొన్న వివాదంపై సీఎం రేవంత్‌రెడ్డి సీరియస్ అయ్యారు. ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. అందుకు కారకులైనవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ వివాదంపై విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. కాంప్లిమెంటరీ పాసుల విషయంలో తమపై హెచ్‌సీఏ ఒత్తిడి తెస్తోందని, వేధింపులకు గురి చేస్తోందని ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యం ఆరోపించిన విషయం తెలిసిందే..! హెచ్‌సీఏ తీరు మారకపోతే.. హైదరాబాద్ నుంచి ఐపీఎల్ వేదికను మార్చుకుంటామని హెచ్చరించింది. దీంతో ఈ వివాదం ముదిరి.. సీఎం దృష్టికి వెళ్లింది. దీంతో.. ఆయన విచారణకు ఆదేశిస్తూ.. రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ కొత్తకోట శ్రీనివాసరెడ్డిని విచారణాధికారిగా నియమించారు. సమగ్ర విచారణ జరిపి, నివేదిక ఇవ్వాల్సిందిగా ఆయనను ఆదేశించారు. ఎస్‌ఆర్‌హెచ్ యాజమాన్యాన్ని పాసుల కోసం ఎవరు ఇబ్బంది పెట్టినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యూనిఫాం ఆఫీసర్లయినా, ఇతరులెవరైనా ఉపేక్షించేది లేదన్నారు. కాగా.. ఈ అంశంపై హెచ్‌సీఏ స్పందించింది. తాము కోటాకు మించి కాంప్లిమెంటరీ పాసులను ఎన్నడూ అడగలేదని పేర్కొంటూ.. సోమవారం ఓ ప్రకటనను విడుదల చేసింది. "హెచ్‌సీఏ క్లబ్ సెక్రటరీలకు ఇచ్చే పాసులు సరిపోక.. మరికొన్ని పాసులను డబ్బులిచ్చి కొనుగోలు చేయడానికి అవకాశమివ్వాలని కోరాం. అందుకు ఎస్‌ఆర్‌హెచ్ అంగీకరించింది. ఆ తర్వాత



ఇలా ఈమెయిల్స్‌ను లీక్ చేయడం పద్ధతికాదు" అని ఆ ప్రకటనలో వివరించింది. స్టేడియంలో సీట్ల మార్పు సమయంలో.. ఆరెంజ్ రంగు సీట్లకు అయ్యే వ్యయంలో రూ.10 కోట్ల వరకు సీఎస్ఆర్ నిధుల కింద అందజేస్తామని సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు కమిటీ ముందు పేర్కొన్న ఎస్‌ఆర్‌హెచ్.. ఆ హామీని నిలబెట్టుకోలేదని ఆరోపించింది. ఆ నిధులను అడిగితే.. స్టేడియానికి రంగులు వేయడానికి ఖర్చుచేశామని చెప్పిన ఎస్‌ఆర్‌హెచ్.. పనుల వివరాలు మాత్రం చెప్పడం లేదని వివరించింది. ఇప్పటికైనా ఈమెయిల్ రాయబారాలను కట్టిపెట్టి, సమస్య పరిష్కారానికి హెచ్‌సీఏ కార్యవర్గంతో చర్చించేందుకు ముందుకు రావాలని ఎస్‌ఆర్‌హెచ్‌ను కోరింది.

సామాన్యుడి ఆయుధం
T/AP/2024/0304/1072/41
3
అస్త్రం
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
ప్రకాశం - బాపట్ల
మంగళవారం 1-4-2025



## చలివేంద్రాన్ని ప్రారంభించిన సీఐ వెంకటేశ్వరరావు

కందుకూరు అస్త్రం ప్రతినిధి : కందుకూరు,పట్టణం లో పెద్ద బజారు లోని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద పబ్బిశెట్టి వరదరాజ, నల్లమల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బోణాల శ్రీనివాస చక్రవర్తి వారి తండ్రి చెంచు కిష్టయ్య జ్ఞాపకార్థం బోణాల శ్రీనివాస చక్రవర్తి వారి కుటుంబ సభ్యులు మంచినీటి చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ మంచినీటి చలివేంద్రాన్ని సీఐ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా సోమవారం ఉదయం ప్రారంభించారు. అక్కడ విచ్చేసిన వారికి సీఐ వెంకటేశ్వరరావు చేతులమీదుగా మజ్జిగ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వేసవికాలంలో ప్రజల దాహార్తి ని తీర్చడం ఓ మంచి కార్యక్రమమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కళ్ళు సేవా కార్యక్రమాల్లో ముందుండాలని సీఐ కోరారు. శ్రీనివాస చక్రవర్తి కుటుంబ సభ్యులను సిఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొత్తూరి సుధాకర్, ఆర్యవైశ్య కన్వీనర్ మురారిశెట్టి సుధీర్ కుమార్, ఇస్కాల సురేంద్ర, కంకణాల వెంకటేశ్వర్లు, తాతా లక్ష్మణ , చేదెళ్ల శ్రీనివాసులు, కోట కిషోర్,కాకుమాని ప్రవీణ్, అనుమాలశెట్టి శ్రీకాంత్, ఇస్కాల శ్రీనివాసులు, కొలపర్తి సురేంద్ర, కనుమర్లపూడి శివరామకృష్ణ, గుర్రం శ్రీనివాసులు (సీఎం), కీర్తి సెల్ శ్రీను సోదరులు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే విజయ్ కుమార్



కనిగిరి అస్త్రం ప్రతినిధి : రంజాన్ వేడుకల్లో సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్ పాల్గొన్నారు.రంజాన్ పర్వదినం సందర్భంగా పెర్నమిట్ట 39వ డివిజన్ పీర్లమాన్యంలో మైనారిటీ నాయకులు ఏర్పాటు చేసిన టూమసీద్ లోప్రార్ధన కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి. ఎన్. విజయ్ కుమార్ పాల్గొనే ముస్లిం సోదరి సోదర సోదరీమణులకు. రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కార్పొరేటర్ మలగా రమేష్, టీడీపీ నాయకులు వాసేపల్లి వెంకటేశ్వర్లు రెడ్డి , కరిచేటి శ్రీనివాసరావు, షైక్. అమానుల్లా ,కల్లూరి వెంకటేశ్వర్లు, సాహెబ్ , రఫీ పాల్గొన్నారు.

## కామ్రేడ్ నారాయణరావుకు ఘన నివాళులు



చీమకుర్తి అస్త్రం ప్రతినిధి: చీమకుర్తి మండలం,కూనంనేని వారిపాలెం సిపిఎం సీనియర్ సభ్యులు కామ్రేడ్ మాదాల నారాయణ మృతి చెందారు. వారి భౌతికాయానికి పూలదండలు వేసి ఎర్ర జెండా కప్పి నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్.కె మాబు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, మాజీ జిల్లా కార్యదర్శి జాలా అంజయ్య, జిల్లా నాయకులు పమిడి వెంకటరావు, పూసపాటి వెంకటరావు. మండల కార్యదర్శి పల్లా పల్లి ఆంజనేయులు, మండల నాయకులు టి రామారావు, కే చిన్నపరెడ్డి,కంకణాల వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీను పొత్తూరి సురేష్, గ్రామ నాయకులు కొల్లూరి వెంకటేశ్వర్లు,నల్లూరి కృష్ణయ్య, పమిడి రామారావు, కే అక్కయ్య, పి ఓబుల్ రెడ్డి,ఎమ్ నర్సింగరావు పి నరసింహారావు, డీ సుధాకర్ సిపిఎం సానుభూతిపరులు,కుటుంబ సభ్యులు,బంధువులు అంతిమయాత్రలో పాల్గొన్నారు.




## వేసవి కి ముందే మూలకు చేరిన

# ఎన్టీఆర్ సుజల పథకం

### అయినా స్పందించని యంత్రాంగం

### కొనసాగుతోన్న ప్రైవేటు వాటర్ ప్లాంట్ ల హవా

చోడవరం అస్త్రం ప్రతినిధి : చోడవరం మేజర్ పంచాయతీలో ప్రజల దాహార్తిని తీర్చడానికి పంచాయతీ 14వ ఆర్థిక సంఘం నిధులుతో ఏర్పాటుప చేసిన ఎన్టీఆర్ సుజల పథకం వేసవికి ముందే మూలకు చేరింది. అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఈ పథకం మనమత్తులకు నోచుకోవడం లేదు. దీంతో చోడవరం కేంద్రంలో నెలకొల్పిన ప్రైవేటు వాటర్ ప్లాంట్ల హవా పెరిగిపోతుంది. ప్రైవేట్ ప్లాంట్ లో 20 లీటర్ నీటికి 20 రూపాయలు నుండి 30 రూపాయలు వసూలు చేస్తున్నారు. స్వచ్ఛమైన తాగునీటిని తాగేందుకు గ్రామస్తులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకం వద్దకు వెళ్లి ఐదు రూపాయలు చెల్లించి బిందెడు నీటిని తెచ్చుకునేవారు. అది కాస్త మూలకు చేరడంతో తప్పని పరిస్థితుల్లో ప్రైవేట్ పాంట్ల వద్దకు వెళ్లి వారు అడిగిన మొత్తం చెల్లించి కొద్దికొద్దిగా నీటితో గొంతు తడుపుకునే పరిస్థితి నెలకొంది. డివిజన్ కేంద్రంగా పేరుగాంచిన చోడవరంలో తెలుగుదేశం ప్రభుత్వం దివంగత ఎన్టీఆర్ పేరుతో ఏర్పాటు చేసిన పథకం మూలకు చేరిన అధికారులు పట్టించుకోవడం లేదంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో ఇట్టే అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మంచినీటి పథకాన్ని మరమ్మతులు చేసి గ్రామస్తులకు తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

## జాతీయ అవార్డు గ్రహీత ఉత్తమ ఆదర్శ రైతుకు అనకాపల్లి ఎం.పీ సన్మానం



చీడికాడ అస్త్రం ప్రతినిధి: అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం ఖండివరం గ్రామానికి చెందిన అప్పలనాయుడుకి ఇటీవల ఢిల్లీలో జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ అందించిన 'ఐ సి ఏ ఆర్ ఇన్నోవేటివ్ ఫార్మర్' అవార్డు పొందిన సందర్భంగా అనకాపల్లి ఎం.పీ క్యాంపు కార్యాలయంలో వెలమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ దుశ్శలవతో సత్కరించి వారికి పుష్పగుచ్ఛం ఫలాలు అందజేసి ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా సీ.ఎం రమేష్ మాట్లాడుతూ నాలుగు దశాబ్దాలుగా వినూత్న పద్ధతిలో వ్యవసాయం చేస్తూ రైతులకు సాగులో మెలకువలు చెబుతున్న అప్పలనాయుడు నేటి యువతరానికి ఎంతో ఆదర్శం అని వారి సేవలు నేటి యువత వినియోగించుకోవాలని సూచించారు.అనకాపల్లి జిల్లా నుంచి ఉత్తమ ఆదర్శ రైతుగా గుర్తించినందుకుగాను ఐసీఏఆర్ బృందానికి, శాస్త్రవేత్తలకు ఆచార్యులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వెలమా ఫౌండేషన్ ప్రముఖులు ఐ సి ఏ ఆర్ ఇన్నోవేటివ్ ఫార్మర్ పురస్కారానికి కెవికె శాస్త్రవేత్తలు సిఫార్సు చేసినందుకుగాను సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ ఢిల్లీలో అందించిన అవార్డును సి.ఎం రమేష్ చేతుల మీదుగా తీసుకోవాలని అప్పలనాయుడు కోరికను మన్నించి సంఘం సభ్యులను ఆహ్వానించి అప్పలనాయుడు ని ఘనంగా సన్మానించిన పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ కి సత్కరించి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.కార్యక్రమం లో బిజెపి రాష్ట్ర కార్యదర్శి కేతినేని సురేంద్రమోహన్, గాదె శ్రీనివాస్ వెలమ ఫౌండేషన్ చైర్మన్ ఎం.వి. ఆర్ మూర్తి ,కార్యదర్శి సత్యనారాయణ రాజు , గౌరవ అధ్యక్షులు విజయ నాయుడు ,వై సత్యనారాయణ పాల్గొన్నారు

## సుంకవల్లి ఫౌండేషన్ ఉగాది పురస్కారాలు

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: చాగల్లు మండలం మార్కొండపాడు గ్రామంలో సుంకవల్లి ఫౌండేషన్ సుంకవల్లి వెంకన్న చౌదరి శేష కుమారి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన సప్తదశ వార్షిక పురష్కారాలులో భాగంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భముగా ఉత్తమ రైతులకు, ప్రతిభ గల విద్యార్థులకు అధికారులకు పురస్కారాలు అందించే కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్, కొవ్వూరు శాసనసభ్యులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ రైతులకు విద్యార్థులకు మరియు అధికారులకు ఉగాది పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి మాజీ ఏఎంసీ చైర్మన్ ఆళ్ల హరిబాబు, చాగల్లు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాదెళ్ల శ్రీరామ్ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్సూరపనేని చిన్ని, మండల తెలుగుదేశం నాయకులు సుంకవల్లి రమేష్, జనసేన మండల అధ్యక్షులు ఉప్పులూరి చిరంజీవి,పుసులూరి అనిల్ కూటమి నాయకులు పాల్గొన్నారు



## ఘనంగా రంజాన్ వేడుకలు



దేవరాపల్లి, అస్త్రం ప్రతినిధి : రంజాన్ పండగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు, పెద్దలు కలిసి సోమవారం ఉదయాన్నే కాశీపురం, సంజీవమెట్టలోని తమ ప్రార్థనా మందిరాలైన మశీదులకు చేరుకున్నారు. అందరు కలిసి నమాజులో పాల్గొన్నారు. ఖురాన్లో పవిత్రమైన వాక్యాలను తమ మత గురువు వినిపించారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇంటి వద్ద నుంచి తయారు చేయించి తెచ్చిన పాయశాన్ని ఒకరికొకరు తినిపించుకుంటూ బాయి.. బాయి అంటూ సరదాగా గడిపారు. నెలరోజుల పాటు వారు చేసిన కఠోర దీక్షను సోమవారంతో విరమించుకున్నారు.

4

సామాన్యుడి ఆయుధం

అస్త్రం

T/AP/2024/0304/1072/41

ANDHRA PRADESH

prajalaastram999@gmail.com

విశాఖపట్నం | అనకాపల్లి

అల్లూరి సీతారామరాజు జిల్లా

మంగళవారం 1-4-2025





# చెలరేగిపోతున్న ఇసుక మాఫియా!



**గడ్డలు కాలువలు దోలిచేస్తున్న ఇసుక మాఫియా!**

**గడ్డల మధ్య వృధా మట్టితో గుట్టలు?.. గడ్డలు పారకుండా అడ్డుకట్టలు!**

**వరదలు వస్తే పంట పొలాలు నాశనం!**

**వీఆర్ఏ ల కను సన్నల్లో రవాణా??**

**ప్రభుత్వానికి భయపడి నోరు మెదపని అధికారులు?**

**పగలు రాత్రి తేడా లేకుండా పోలీసులు అధికారుల ఎదుటే తరలింపు?**

**కళ్ళకు గంతలు కట్టుకుంటున్న అధికారులు పోలీసులు?**

**జేబులు నింపుకుంటున్న చోట మోటా నేతలు,అక్రమార్కులు?**

చోడవరం అస్త్రం ప్రతినిధి,: గడ్డల్లో ఇసుకను జెసిబి లతో తీసి తరలిస్తున్న అధికారులు కానీ పోలీసులు సైతం స్పందించకపోవడం గమనార్హం. ఇసుక రవాణాకు చోటామోటా నేతల సహకారం ఉండటంతో పోలీసులు అధికారులు న్యాయదేవత కళ్ళకు గంతలు కట్టుకున్నట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. గడ్డలో ఇసుకను తీసేందుకు వృధాగా ఉన్న మట్టిని గడ్డల మధ్య ఆనకట్టల కట్టడం వల్ల వరదలు వస్తే పక్కనున్న పంట పొలాలు కొట్టుకుపోయే పరిస్థితి లేకపోలేదని సమీప రైతులు ఆవేదనలు వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం పేద బడుగు బలహీన వర్గాలకు అనుకూలంగా ఇసుక రవాణా చేసుకోవచ్చుని వెలుసుబాటు కల్పించడంతో అది అక్రమార్కుల పాలిట వరంగా మారింది. చోట మోటా నేతలు, ప్రజా ప్రతినిధులు, రెవెన్యూ సిబ్బంది కనుసన్నల్లో ఇసుక తరలిపోతుంది. వాగులు వంకల్లో నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను జెసిబి లతో తీసి లారీల్లో ట్రాక్టర్లలో తరలిస్తూ లక్షల్లో వ్యాపారాలు చేస్తున్నారు. అనకాపల్లి జిల్లా చోడవరం పరిసర ప్రాంతాల్లో ఇసుక మాఫియా రెచ్చిపోతుంది.రాత్రి పగలు తేడా లేదు ఇసుక దందా చేస్తున్నారు.చోడవరం మండలంలోని ముద్దుర్తి,గ్రామంలో జోరుగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న వారికి రాజకీయ నాయకులతో రెవెన్యూ శాఖ సహాయ సహకారుల అందిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. ముద్దుర్తి వద్ద ఇసుకను తీసి టాక్టర్లు లారీల్లో లోడు చేసి పట్టణ ప్రాంతాలకు తరలిస్తున్నారు. ఇక్కడ ఓ వి ఆర్ ఏ దగ్గరుండి మరి ఇసుక రవాణాకు సహకరిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఇదే కాకుండా లక్కవరం. గవరవరం. జుత్తాడా. గజపతినగరం. ముదుర్తి భోగాపురం. గోవాడ. గౌరీపట్నం. మార్కమ్మరేవు. పక్కనే ఉన్న చౌడువాడ.విజయరామరాజుపేట ప్రాంతాలలో ఇసుకను, గడ్డల నుండి, ఏటి నుండి కాలువల నుండి బయట కుప్పలుగా వేసి రాత్రులు ఇతర జిల్లాలకు లారీలపై టాక్టర్లతో ఇసుక తరలిస్తూ వ్యాపారాలు చేస్తున్నారని ప్రజా సంఘాలు ఆరోపణ చేస్తున్నాయి. ఇసుకాసురులు జెసిబి లతో ఇసుకను తీసేందుకు పైనున్న మట్టి తొక్కు గరుకు ఇసుకను %శ్రీ% ఏటి మధ్యలో ఆనకట్టల వేస్తున్నారు. నిబంధన ప్రకారం ఎటువంటి అనుమతులు లేకుండా దర్జాగా ఇసుకను తరలించకపోతున్న అధికారులు ప్రజాప్రతినిధులు పోలీసులు చూసి చూడనట్లు వ్యవహరించడం పై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇంతలా జరుగుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం విచారకరం. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమ ఇసుక రవాణాను నిరోధించాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.





# అబ్దుల్ కలాం సరస్వతీ విజ్ఞాన కేంద్రం ప్రారంభం

చోడవరం అస్త్రం ప్రతినిధి : మండంలోని లక్ష్మీపురంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం సరస్వతి విజ్ఞాన కేంద్రంను చోడవరం న్యాయవాదుల బార్ కౌన్సిల్ అధ్యక్షుడు కాండ్రేగులు డేవిడ్ ప్రారంభించారు. విశాఖపట్నం కు చెందిన బిపిఎల్ ట్రాన్స్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన కృష్ణ టీం, బూరె కొండయ్య ల ఆర్థిక సహకారంతో సుమారు మూడు లక్షల రూపాయలు విలువైన గ్రంథాలయానికి ఉపకరించు వివిధ రకాల వస్తువులతో ఒక ప్రవేట్ అద్దె భవనంలో గ్రంథాలయం ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న పట్టణంలోని సీనియర్ న్యాయవాది కాండ్రేగుల డేవిడ్ మాట్లాడుతూ నిరుద్యోగులకు, అన్ని పోటీ పరీక్షలు కు సిద్ధం అయ్యేందుకు యువతకు అన్ని విధాల అందుబాటులో ఉండే విధంగా పలు కాంపిటీటివ్ మెటీరియల్సు అందుబాటులో ఉంటాయన్నారు. సుమారు రూ.60,000 లు విలువైన అన్ని పోటీ పరీక్షల పుస్తకాలు, రూ.30,000 లు విలువైన 40 నీల్ కమల్ కుర్చీలు, చదువుకునేందుకు వీలుగా రూ.1.25,000/- టేకు కర్రతో చేసిన బల్లలు, ఒక కంప్యూటర్ 22000/- పుస్తకాలు పెట్టుకునేందుకు వీలుగా 2 రేఖలు ను కొనుగోలు చేశారు. లక్ష్మీపురం గ్రామస్థులు ఉద్యోగులు యువకులు నాయుకులు సమక్షంలో వీటన్నిటిని సమకూర్చారన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ గంగాభవాని, గ్రామ పెద్దలు గణపతి, భూతనాధు రామారావు, భూతనాదు నానికుమార్, మాజీ వైస్ ఎంపీపీ మాజీ సర్పంచ్ సిరిసోళ్ల సత్యారావు,శ్రీనివాసరావు, నర్సింగరావు, ఉగ్గిన కోటి, సిరుసోళ్ల పోతురాజు మాస్టర్, బొండా వెంకట అప్పారావు హెడ్ కానిస్టేబుల్, అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

# కె. కోటపాడు జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడిగా గోపి నాగేశ్వరరావు



కె. కోటపాడు, అస్తం ప్రతినిధి: మండల కేంద్రం కె. కోటపాడు జనసేన పార్టీ గ్రామ అధ్యక్షుడిగా గోపి నాగేశ్వరావు ఎన్నికయ్యారు. గోపి నాగేశ్వరరావు నియమిస్తున్నట్లు పార్టీ అధిష్టానం ఆదేశాలు జారీ చేసిందని సోమవారం ఉదయం జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా గోపి నాగేశ్వరరావు మాట్లాడుతూ స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ డోకల లక్ష్మి నరసింహ మూర్తి, కూటమి నాయకులతో సమన్వయం చేసుకుంటూ, పార్టీని అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. పార్టీ ఆదేశాలను అనుసరిస్తూ ప్రజల్లో పార్టీని విస్తృతపరచాలని ధ్యేయంతో ముందుకు వెళ్తానన్నారు. కోటపాడు జనసేన పార్టీ గ్రామ ఉపాధ్యక్షుడిగా నియమించిన సూరిసెట్టి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నాకు అప్పగించిన బాధ్యతలను ఉపాధ్యక్షుడిగా పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. అధ్యక్షుడితో సమన్వయం చేసుకుంటూ పవన్ కళ్యాణ్ చేసిన కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. ఈ కార్యక్రమంలో కోటపాడు సర్పంచ్ ఎర్రంశెట్టి భవాని టిడిపి నాయకులు రెడ్డి అప్పారావు, సహదేవుడు. రాజేష్ బాల గణేష్ రాకేష్ శివాజీ పాల్గొన్నారు.

# జనసేన పార్టీ లోకి వైసిపి సర్పంచ్



చోడవరం అస్త్రం ప్రతినిధి: చోడవరం నియోజకవర్గం చోడవరం మండలం జుత్తాడ గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్ శ్రీ దొడ్డి ప్రసాద్ చోడవరం నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జి పివిఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో పార్టీ జిల్లా అధ్యక్షులు పెందుర్తి ఎంఎల్ఏ పంచకర్ల రమేష్ బాబు చేతులమీదుగా సోమవారం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో వైస్సార్సీపీ మద్దతు దారునిగా సర్పంచ్ గా ఎన్నికయ్యానని అయితే వైస్సార్సీపీ ప్రభుత్వంలో గ్రామంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చెయ్యలేక పోయామని, ప్రజలకు సేవలు అందించలేకపోయానని కేవలం ఉత్సవ విగ్రహాల్లాగా మిగిలామన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక జనసేన పార్టీ అధినేత పంచాయితీ రాజ్ శాఖా మాత్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పల్లెకు పండగ వాతావరణాన్ని తీసుకు వచ్చే విధంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్న తరుణం లో జనసేన పార్టీ విధానాలకు ఆకర్షితులై జనసేన పార్టీ లో చేరినట్లు తెలిపారు.జుత్తాడ గ్రామ సర్పంచ్ తో పాటు నాయకులు కర్రి రామకృష్ణ , దొడ్డి రామారావు ,బొడ్డేడ నాయుడు దొడ్డి జాశ్వంత్ జనసేన పార్టీ కండువాలు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అల్లం రామప్పరావు, చప్పగడ్డ శ్రీన,తెలుగు చర్ల మహేష్, నర్వ సరోజ, పోతల అప్పారావు,పీలా మహేష్ ,ఆడారి మాలినాయిడు, అడ్డూరి శ్రీను , పోలేపల్లి శీను, డోకల మోహన్ పాల్గొన్నారు.

# సుంకవల్లి ఫౌండేషన్ ఉగాది పురస్కారాలు

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి : చాగల్లు మండలం మార్కొండపాడు గ్రామంలో సుంకవల్లి ఫౌండేషన్ సుంకవల్లి వెంకన్న చౌదరి శేష కుమారి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన సప్తదశ వార్షిక పురష్కారాలులో భాగంగా శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది సందర్భముగా ఉత్తమ రైతులకు, ప్రతిభ గల విద్యార్థులకు, అధికారులకు పురస్కారాలు అందించే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కొవ్వూరు శాసనసభ్యులు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ రైతులకు విద్యార్థులకు అధికారులకు ఉగాది పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల హరిబాబు,నాదెళ్ల శ్రీరామ్ చౌదరి,సూరపనేని చిన్ని,సుంకవల్లి రమేష్, ఉప్పులూరి చిరంజీవి,పుసులూరి అనిల్ పాల్గొన్నారు.



# వాలాబు శివారు గిరిజన గ్రామంల్లో దాహం కేకలు



దేవరాపల్లి/అనంతగిరి అస్త్రం ప్రతినిధి : అనకాపల్లి జిల్లా దేవరాపల్లి మండలంలోని వాలాబు గిరిజన పంచాయతీ శివారు కొత్తూరు, కె.టీ.పాలెం గ్రామాలకు గత నెల రోజులుగా త్రాగునీటి సౌఖర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నా మంటూ మహిళలు కొళాయిల వద్ద నిరసన తెలిపారు. రెండు గ్రామాల్లో సుమారు 20 కుటుంబాలు వారు జీవనం సాగిస్తున్నారు. ఈగ్రామాల కొళాయిలకు సరఫరా చేసే పైపులైను నుంచి నీరు రాక పోవడంతో త్రాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నామన్నారు. వేరొకరి పామాయిల్ తోటలో బోరు నీరు వదిలనప్పుడు అక్కడ నుంచి తెచ్చుకుంటున్నామనివేసవి కావడం వలన నీటి కోసం నెల రోజులకు పైగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సంభందిత సిబ్బందికి తెలియజేసిన పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి త్రాగునీటి సౌఖర్యం కల్పించాలని వారు కోరారు.

సామాన్యుడి ఆయుధం
# అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం 1-4-2025


## జనసేన నాయకులకు కార్యకర్తలకు అండగా ఉంటా: ఎమ్మెల్యే ముప్పిడి

కొవ్వూరు అస్త్రం ప్రతినిధి: కొవ్వూరు పట్టణ జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం కొవ్వూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్చార్జ్ టీవీ రామారావు ఆధ్వర్యంలో జనసేన నియోజకవర్గం పార్టీ శ్రేణుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కూటమి పార్టీలైన జనసేన, బిజెపితో కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని జనసేన నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సురపనేని చిన్ని, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో జనసేనపార్టీ కార్యదర్శి గాయత్రి వెంకటేశ్వరరావు, కొవ్వూరు జనసేన పార్టీపట్టణ అధ్యక్షులు దేగల రాము ఎంపీటీసీ సురేష్, సీనియర్ నాయకులు కొప్పాకు విజయ్ కుమార్, జనసేన పార్టీ ప్రోగ్రాం కమిటీ సభ్యులు తేజస్ కుమార్, కొవ్వూరు పట్టణ మహిళా అధ్యక్షురాలు నవ్య మూడు మండలాల జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.









# జూన్ నుంచి మనం సాధించిన విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లండి!

- కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం
- భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరూ కలసికట్టుగా ముందుకుసాగాలి
- తెలుగుదేశం పార్టీలో కార్యకర్తకే అగ్రతాంబూలం, ఆ తర్వాతే ఎవరైనా!
- ఉత్తమ కార్యకర్తల సమావేశంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్
- 3సార్లు ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న ఆదిరెడ్డికి ప్రత్యేక అభినందన



యలమంచిలి: అస్త్రం ఉత్తరాంధ్ర బ్యూరో: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలపై జూన్ నుంచి ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించాలి, పెన్షన్లు, అన్నక్యాంటీన్, స్టీల్ సిటీ, ఎన్ టిపిసి, బల్క్ డ్రగ్ పార్కు వంటి విజయగాధలను ప్రజల్లోకి తీసుకెళ్లండి. చేసిన పనులు చెప్పుకోకపోతే ప్రత్యర్థులు చెప్పే అబద్ధాలు జనంలోకి వెళ్తాయి, ఈ విషయంలో పార్టీ కేడర్ అప్రమత్తంగా వ్యవహరించాలని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. యలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురంలో ఉత్తమ కార్యకర్తల సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూఇటీవల నేను డిల్లీలో ఒక ఫంక్షన్ కు వెళ్లాను, అక్కడ మన సభ్యత్వం గురించే చర్చ జరుగుతోంది. 5లక్షలు చేయలేకపోతున్నాం, కోటి సభ్యత్వాలు ఎలా చేశారని అడిగారు, ఎన్టీఆర్, చంద్రబాబునాయుడు హయాం నుంచి సభ్యత్వం మనకు ఒక ఎమోషన్, యలమంచిలి నియోజకవర్గంలో 41వేలసభ్యత్వం చేసినందుకు అభినందనలు. యువగళం పాదయాత్రలో కష్టపడిన కార్యకర్తలను గుర్తించాలని ఇక్కడ కార్యకర్తలు నాకు చెప్పారు. బాబు ష్యూరిటీ %-% భవిష్యత్తుకు గ్యారంటీ, సోషల్ మీడియా, సభ్యత్వ నమోదులో మెరుగైన పనితీరు కనబర్చిన వారివివరాలను ఆన్ లైన్ లో పెట్టా. ఎవరు పనిచేస్తున్నారో తెలుసుకునేందుకు ఈ విధానం అమలుచేస్తున్నాం. టిడిపిలో కష్టపడిన కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు ఇస్తాం, ఈ విషయంలో క్లారిటీతో ఉన్నాం, కష్టపడి పార్టీకోసం పనిచేయండి. ప్రస్తుత మన ప్రభుత్వం అయిదేళ్లు ఉంటుంది. తొలిసారి అవకాశం రాకపోయినా మూడువిడతల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం, అధైర్యపడవద్దు.

**అలకలు మాని పార్టీకోసం పనిచేయండి**

మే తర్వాత కేడర్ అంతా ప్రజల్లోకి వెళ్లాలి, మేనెలలో కడపలో మహానాడునిర్వహించబోతున్నాం. ఈలోగా కుటుంబ సాధికార సమితులు, బూత్, క్లస్టర్ కమిటీలు, అనుబంధసంఘాలు, జిల్లా కమిటీల నియమకాన్ని పూర్తిచేస్తాం. మహానాడులో జాతీయ అధ్యక్షుడి ఎన్నిక తర్వాత రాష్ట్ర కమిటీ నియమాకం చేపడతాం. పార్టీ కేడర్ అంతా ప్రతి 3నెలలకు ఒకసారి ప్రజల్లోకి వెళ్లాలి. జగన్ పై కంటే పార్టీ కార్యకర్తల కోసమే నేను ఎక్కువగాపోరాడుతుంటాను. సమస్యలపై నిర్ణయం తీసుకునే వరకు అందరం కూర్చుని చర్చిద్దాం, ఒకసారి నిర్ణయం తీసుకున్నాక అందరం కలిసి పనిచేయాల్సిందే. అలకలుమాని నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి.

**ఇకపై నిరంతరం యువరక్తం ఎక్కిస్తాం**

ఇకపై పార్టీలో నిరంతరం యువరక్తం నింపాలని నిర్ణయించాం. యువత రాజకీయాల్లోకి రావాలి. ఏ నాయకుడు కూడా ఒకే పదవిలో మూడుసార్లకు మించి ఉండకూడదని ప్రతిపాదిస్తున్నాం. గ్రామస్థాయి అధ్యక్షుడికి కూడా పొలిట్ బ్యూరోలో స్థానం లభించే పరిస్థితి రావాలి. పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తలంతా అయిదేళ్లు నరకం అనుభవించారు, ఎన్నో కేసులుపెట్టి హింసించారు. హోంమంత్రి అనితపై కూడా 23కేసులు ఉన్నాయి. పాదయాత్ర సమయంలో పోలీసులు నాకు సెక్యూరిటీ అడిగితే ఇవ్వలేదు, ఇప్పుడు వద్దంటే వస్తున్నారు. రామతీర్థం వెళ్లడానికి బాబు విశాఖ ఎయిర్ పోర్టుకు వస్తే రోడ్డుకు అడ్డుగా పొక్లయినర్లు పెట్టారు.పాదయాత్ర సమయంలో నా స్టూల్, మైక్ లాక్కున్నారు. ఈరోజు టైం బాగుంది కదా అని గతాన్ని మర్చిపోవద్దు.కుటుంబంలో మాదిరి పార్టీలో కూడా భిన్నాభిప్రాయాలు ఉంటాయి, పరిష్కరించుకొని ముందుకు సాగాలి.

**ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లండి**

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే ఫస్ట్, కేడర్ కార్యాలయాలకు వెళ్లి చట్టపరంగాపరిష్కరించరించగలిగిన సమస్యలను స్థానికంగా పరిష్కరించేందుకు చొరవచూపాలి. మేనెల నుంచి ప్రతిరోజూ 300మందికి చొప్పున పార్టీ కేడర్ కు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తాం. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించుకోవాలి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10నెలలు అయింది. మరో రెండునెలల్లో మహానాడునిర్వహించుకోబోతున్నాం. ఇతర పార్టీ ఎమ్మెల్యే ఉన్నచోట సమన్వయ లోపం కారణంగా సమస్యలు వస్తున్నాయి. ఎమ్మెల్యే లేనిచోట అక్కడ ఇన్ చార్జి ప్రతివారం కూర్చుని మాట్లాడుకోవాలి. చట్టపరిధిలోని పనుల కోసం కార్యకర్తలు కార్యాలయాలకు వెళితే పనులు చేయాల్సిందే. ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లాలని మంత్రి లోకేష్ కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ కార్యకర్తలను మంత్రి లోకేష్ అభినందించారు. సభ్యత్వం, మన టిడిపి, భవిష్యత్తుకు గ్యారంటీ వంటి అంశాల్లో అవార్డు అందుకున్న ధర్మాల ఆదిరెడ్డి అనే కార్యకర్తను ప్రత్యేకంగా అభినందించారు.

**తప్పుడు కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకుంటాం**

ఈ సమావేశంలో పలు సమస్యలను కార్యకర్తలు మంత్రి లోకేష్ దృష్టికి తెచ్చారు. వైకాపా సర్పంచ్ లతోపాటు 10శాతం వైసిపి వారు కూడా టిడిపి సభ్యత్వ కార్డులు తీసుకున్నారని తెలిపారు. అచ్యుతాపురం సెజ్ కు సంబంధించి ఆర్ అండ్ ఆర్ లో ఇంకా 200 మందికి స్థలాలు ఇవ్వలేదు, ఆ సమస్యను పరిష్కరించండి. పూడిమడకలో ఫిషింగ్ హార్బర్ నిర్మించండి. ఉపాధి హామీ, నీరు-చెట్టు బిల్లులు చెల్లించండి, కార్యకర్తలపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని కోరారు. ఉపాధి హామీ, నీరు-చెట్టు బిల్లులు, తప్పుడు కేసులకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని సంప్రదించాలని మంత్రి లోకేష్ కోరారు.ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, యలమంచిలి నియోజకవర్గ టిడిపి ఇన్ చార్జి ప్రగడ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ఈ నెల 4 చింతపల్లి లో సీపీఐ సమావేశం



**జిల్లా సీపీఐ పార్టీ కార్యదర్శి పోట్టిక సత్యనారాయణ**

కొయ్యూరు అస్త్రం ప్రతినిధి: అల్లూరి జిల్లా చింతపల్లి లో ఈ నెల 4 న భారత కమ్యూనిస్ట్ పార్టీ జిల్లా సమితి సమావేశం నిర్వహించనున్నట్టు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు కొయ్యూరు లో సోమవారం ఆయన విలేకర్ల తో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చెప్పట్టి పది నెలలు కావస్తున్నా ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమల్లో ఎటువంటి కార్యరూపం లేదని, అనేక హామీలపై ప్రచారం అందించలేని ఈ ప్రభుత్వ పాలన పై సీపీఐ పార్టీ ప్రశ్నించే విధంగా ప్రజలతో ప్రజా ఉద్యమాలు చేపట్టే దిశగా పార్టీ నిర్ణయాలపై సీపీఐ సమితి సమావేశం చింతపల్లి లో ఏర్పాటు చేసినట్టు ఆయన తెలిపారు.ఈ సమావేశానికి రాష్ట్ర పార్టీ జాయింట్ సెక్రెటరీ జె వి సత్యనారాయణ, పలువురు జిల్లా నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమితి సమావేశానికి జిల్లా లో అన్నీ మండలాల పార్టీ సమితి కార్గవర్గ సభ్యులు. ముఖ్య ప్రతినిధులు హాజరు కావాలని జిల్లా కార్యదర్శి పొట్టిక సత్యనారాయణ తెలిపారు.

## తాగునీటి వృధా అరికట్టే వారే లేరా



చీడికాడ అస్త్రం ప్రతినిధి : నీటిని పొదుపు చేయాలి, నీటిని సంరక్షించాలి, నీటి బొట్టు ఒడిసి పట్టు ప్రగతికి వేయాలి మెట్టు అంటూ ప్రభుత్వం నీటి సంరక్షణకు ప్రత్యేకంగా నిధులు కేటాయించడమే కాకుండా అధికారులకు నిర్దిష్టమైన ఆదేశాలు జారీ చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ లోపం పుణ్యమా అని స్వచ్ఛమైన తాగునీరు వృధాగా పోతున్న సంఘటనలు కోకోల్లలు. అనకాపల్లి జిల్లా చీడికాడ మండలంలోని కోన పంచాయతీ పరిధిలో గల గుడివాడ గ్రామంలో నివసిస్తున్న గిరిజనులకు తాగునీరు పూర్తిస్థాయిలో అందించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. గ్రామంలో ఉన్న గిరిజన కుటుంబాలకు ఇంటింటికి కులాయి వేసి నీటిని విడుదల చేస్తున్నారు. గ్రామం మొత్తం 24 గంటలు నీటి సరఫరా జరుగుతున్నప్పటికీ అధిక శాతం నీరు వృధాగానే పోతుంది. కుళాయిలకు గుత్తేదారు వేశారో లేక పంచాయతీ ట్యాపులను వేసారో కానీ ట్యాపులు నాణ్యత లేకపోవడంతో నీరు వృధాగా పోతుంది. ఏ కులాయి దగ్గర చూసినా నీరు లేక వృధాగా పోతుందే కానీ నీటి సంరక్షణ కనిపించడం లేదు. గ్రామం మొత్తంలో 75% కులాయిలు ఇదే విధంగా లీకులు అవుతున్నాయని గ్రామస్తులు తెలిపారు. కొన్ని గ్రామాల్లో తాగేందుకు నీరు లేక ఆయా గ్రామాల ప్రజలు నీటి కోసం పరుగులు తీస్తుంటే నీరు ఉన్నచోట సంరక్షించకుండా అధికారుల నిర్లక్ష్యం పుణ్యమా అని నీటి వృధా అధికంగా కనిపిస్తుంది. దీనిపై అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే మరి.

## రోడ్లపై నూర్పులు ప్రయాణికులకు తిప్పలు



చీడికాడ అస్త్రం ప్రతినిధి : మండలంలో ప్రధాన రహదారులపై రైతులు నూర్పులు చేస్తుండడంతో ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపై నూర్పులు చేయరాదని నిబంధనలో ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో రైతులు రోడ్లపై నూర్పులు చేపడుతున్నారు. దీనివల్ల వాహనదారులు ప్రమాదాలకు గురై ఆస్పత్రుల్లో చేరిన సంఘటనలు లేకపోలేదు. మండలంలోని సిరిజామ్ , మంచాల, తురువోలు, వంటి గ్రామాలకు వెళ్లే రహదారులే కాకుండా చీడికాడ నుండి చోడవరం కు వెళ్లే ప్రధాన రహదారిపై సైతం నూర్పులు జరుగుతున్నాయి. రాగులు, మినుములు, పెసలు ఊదలు వంటి పంటలే కాకుండా జనుము పంటను సైతం రోడ్లపై వేసి విడిచిపెడుతున్నారు. ఆ రహదారి గుండా తిరిగే వాహనాలు వాటిపై తిరగటం వల్ల అవి కాస్త నలిగి పంట తొక్కు వేరువేరు కావడంతో రైతన్నలు ఎటువంటి శ్రమ లేకుండా రోడ్లపై నూర్పుల ప్రక్రియను ఈ ప్రాంతంలో జోరుగా నిర్వహిస్తున్నారు. జనుము పంట రోడ్లపై వేసి ఉండడం దానిపై వాహనాలు వెళ్లేటప్పుడు ఆ పుల్లలు కాస్త చక్రాల్లో దూరిపోవడం, ఇంజన్లలో చిక్కుకుపోవడంతో ప్రమాదాలు సంభవించే అవకాశాలు అధికంగా ఉన్నాయి. గతంలో చీడికాడ ఎమ్మార్వో ఆఫీసు సమీపాన ఊద పంట వేసి నూర్చి ఊదలను తీయకపోవడంతో చీడికాడ పోలీస్ స్టేషన్లో అప్పట్లో కోర్ట్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ జారిపడి గాయాలు పాలై ఆసుపత్రిలో చేరి రోడ్డుపై నూర్చిన రైతుపై కేసు నమోదు చేసిన సంఘటన చీడికాడ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులకు గాయాలయితేనే కేసులు నమోదు చేస్తారా అని అప్పట్లో ఈ ప్రాంతంలో చర్చించుకున్న సంఘటనలు లేకపోలేదు. రోడ్డుపై కంపలు వేసినట్లు జనుము పంట వేస్తున్న ఆ రహదారి గుండ తిరిగే అధికారులు పోలీసులు సైతం పట్టి పట్టనట్లు వ్యవహరించడం చూస్తుంటే ప్రమాదాలు జరిగితేనే కేసులు నమోదు చేస్తారా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. జనుము పంట కోసే సమయంలో ఆర్ అండ్ బి రహదారే కాకుండా పంచాయతీరాజ్ రహదారులు గ్రామపంచాయతీ రహదారులపై ద్విచక్ర వాహనదారులు ప్రయాణాలు చేయాలంటేనే ప్రాణాలు అరిచేతుల్లో పట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందిస్తారో లేదో

సామాన్యుడి ఆయుధం
అస్త్రం
T/AP/2024/0304/1072/41
ANDHRA PRADESH
prajalaastram999@gmail.com
విశాఖపట్నం | అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం 1-4-2025



## మొదటి సినిమాలో ఏ హీరోతో డేట్ చేయొద్దని రూల్ : నిధి అగర్వాల్

సవ్యసాచి సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది యువ కథానాయకి నిధి అగర్వాల్. ఈ సినిమా అనంతరం మిస్టర్ మజ్ను చేసిన కూడా రెండు సినిమాలు పెద్దగా బ్రేక్‌ని అందించలేకపోయాయి. అయితే పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్‌శంకర్'తో బ్లాక్‌బాస్టర్ హిట్ కొట్టేసింది ఈ భామ. ఆ తర్వాత తెలుగుతో పాటు తమిళ చిత్రాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే ఈ భామ తన కెరీర్ ప్రారంభంలో జరిగిన ఒక సంఘటన గురించి తాజాగా పంచుకుంది. తన మొదటి సినిమా టైంలో హీరోతో డేట్ చేయవద్దని చిత్రయనిట్ బాండ్ రాయించుకున్నారని తెలిపింది. బాలీవుడ్ సీనియర్ నటుడు జాకీ ష్రాఫ్ తనయుడు టైగర్ ష్రాఫ్ హీరోగా నటించిన 'మున్నా మైఖేల్' సినిమాతో బాలీవుడ్‌లో నా సినీ ప్రస్థానం మొదలైంది. ఈ సినిమాకు ఒకే చెప్పిన తర్వాత చిత్రయూనిట్ నాతో ఒక కాంట్రాక్ట్‌పై సంతకం చేయించింది. ఆ కాంట్రాక్ట్‌లో సినిమాకు సంబంధించి నేను పాటించాల్సిన నియమాలు ఉన్నాయి. అందులో'నో డేటింగ్' అనే షరతు కూడా ఉంది. దానికి అర్థం సినిమా కంప్లీట్ అయ్యేవరకు నేను హీరోతో నేను డేటింగ్ చేయకుడదని. అయితే ఇది చూడాకుండా నేను సంతకం పెట్టాను. తర్వాత ఈ విషయం తెలిసి నేను చాలా షాక్ అయ్యాను. నటీనటులు ప్రేమలో పడితే పనిపై శ్రద్ధ తగ్గుతుందని టీమ్ భావించి ఉంటుంది. అందుకే ఇలాంటి నిబంధనలు జోడించి ఉంటారని అనుకున్నానంటూ నిధి చెప్పుకోచ్చింది. సినిమాల విషయానికి వస్తే.. నిధి ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో కలిసి 'హరి హర వీరమల్లు' చిత్రంలో నటిస్తుంది. ఈ చిత్రం మే 09న ప్రేక్షకుల ముందుకు రానుంది.

## సమంతపై వేణుస్వామి వివాదాస్పద వ్యాఖ్యలు


వేణు స్వామి.. పెద్దగా పరిచయం చేయాల్సిన పనిలేని పేరు ఇది. సినిమా సెలబ్రెటీల జాతకాలు చెప్పడం, రాజకీయనాయకుల జాతకాలు చెప్పడంతో చాలా పాపులర్ అయ్యారు ఈయన. సెలబ్రెటీలు జాతకాలు చెప్పడంతో ఆయన సోషల్ మీడియాలో బాగా ట్రోల్ అయ్యాడు. ఇకపై సెలబ్రిటీల జాతకాలను చెప్పనంటూ కొన్ని నెలల క్రితం సంచలన ప్రకటన చేసిన వేణు స్వామీ.. మొన్నామధ్య నాగ చైతన్య- శోభిత ధూళిపాళ్ల వైవాహిక బంధంపై జోస్యం చెప్పారు. దీంతో అక్కినేని అభిమానులు గురూజీ పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు జర్నలిస్టు సంఘాలు కూడా స్వామీజీ పై ఫైర్ అయ్యాయి. ఇప్పటికే ఎన్నో వివాదాల్లో చిక్కుకున్న వేణు స్వామి ఇప్పుడు మరోసారి వివాదాస్పద కామెంట్స్ చేశాడు. తాజాగా వేణు స్వామికి సంబంధించిన ఓ ఆడియో లీక్ అయ్యింది. ఆ వీడియోలో మరోసారి ఆయన టాలీవుడ్ సెలబ్రెటీల పై షాకింగ్ కామెంట్స్ చేశారు. విజయ్ దేవరకొండ, ప్రభాస్, సమంత గురించి మరోసారి ఆయన నోరు పారేసుకున్నాడు. సినిమా వాళ్లు ముగ్గురు త్వరలోనే చనిపోతారు. వారిలో ఓ హీరో, ఓ హీరోయిన్ కూడా ఉన్నారు అంటూ వివాస్పద కామెంట్స్ చేసింది. వాళ్లలో విజయ్ దేవరకొండ, ప్రభాస్, సమంత ఉంటారు అని చెప్పుకొచ్చాడు. శాస్త్రం ప్రకారం సమంత, విజయ్ దేవరకొండలో ఎవరో ఒకరు సూసైడ్ చేసుకోవడం ఖాయం.. ఈ విషయం బయటికి రావడానికి టైం పడుతుంది అంటూ నోటికొచ్చినట్టు వాగాడు. అలాగే ప్రభాస్ గురించి మాట్లాడుతూ.. ప్రభాస్ కు ఒళ్లంతా గాయాలే ఆ విషయం ఎవరికి చెప్పడం లేదు. అందుకే రాజా సాబ్ సినిమా రిలీజ్ ను పోస్ట్ పోన్ చేసుకుంటూ వస్తున్నారు అంటూ చెప్పుకొచ్చాడు. దాంతో ఈ వీడియో సోషల్ మీడియాతో పాటు సినీ సర్కిల్స్ లోనూ హాట్ టాపిక్ గా మారింది. దాంతో నెటిజన్స్ వేణు స్వామిపై మండిపడుతున్నారు.





## లుసిఫర్-2 మోహన్‌లాల్ రెమ్యునరేషన్ ఎంతో ఎలుసా..?

మలయాళ నటుడు, దర్శకుడు పృథ్వీరాజ్ సుకుమారన్ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం ఎల్2 ఎంపురాన్. బ్లాక్ బస్టర్ చిత్రం లుసిఫర్ సినిమాకి ఈ చిత్రం సీక్వెల్‌గా వస్తుంది. మలయాళీ సూపర్ స్టార్ మోహన్ లాల్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. మంజు వారియర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం మార్చి 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గోంటున్నాడు పృథ్వీరాజ్. అయితే ఈ సినిమాకు మోహన్ లాల్ తీసుకున్న పారితోషికం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు పృథ్వీరాజ్. ఆయన మాట్లాడుతూ.. లల్లెట్టన్ (మోహన్‌లాల్) వలనే ఈ సినిమా సాధ్యమైంది. మోహన్‌లాల్ ఈ చిత్రం కోసం చాలా కష్టపడ్డాడు. ఒక దర్శకుడిగా, నేను నిర్మాతల గురించి ప్రతి క్షణం ఆలోచిస్తాను. మనం ఖర్చు చేసే ప్రతి రూపాయికి విలువ ఇవ్వాలని భావిస్తాను. 'లూసిఫర్ 2: ఎంపురాన్' కోసం మోహన్‌లాల్ ఒక్క పైసా కూడా రెమ్యూనరేషన్ తీసుకోలేదు. ఆయన పారితోషికం వదులుకోవడం వల్లే ఈ సినిమా తెరకెక్కిందని చెప్పడంలో సందేహం లేదు. ఆయన రెమ్యూనరేషన్‌ను కూడా సినిమా నిర్మాణానికి ఉపయోగించాం. స్క్రీన్‌పై చూస్తే ఆ విషయం మీకు స్పష్టంగా అర్థమవుతుంది. గేమ్ ఆఫ్ థోర్న్స్ నటుడు జెరోమ్ ఫ్లిన్‌తో పాటు చాలా మంది విదేశీ నటులు ఇందులో పాల్గొన్నారు. వారంతా సినిమాకి చాలా సహకారం అందించారంటూ పృథ్వీరాజ్ చెప్పుకోచ్చాడు.



## షారుఖ్‌ఖాన్‌తో సుకుమార్ సినిమా?

పుష్ప ది రూల్ సినిమాతో నేషన్ వైడ్ బ్లాక్ బస్టర్ అందుకున్నాడు దర్శకుడు సుకుమార్. అయితే ఈ ప్రాజెక్ట్ అనంతరం సుకుమార్ ఎవరితో సినిమా చేయబోతున్నాడా అని మూవీ లవర్స్ ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. టాలీవుడ్ సినీ వర్గాల ప్రకారం సుకుమార్ తన నెక్స్ట్ ప్రాజెక్ట్ రామ్ చరణ్‌తో '17' చేస్తాడని అంటుండగా.. మరోవైపు 'పుష్ప 3' కథ రాసే పనిలో ఉన్నడని టాక్ వినిపిస్తుంది. ఇదిలావుంటే.. ఈ రెండు కాకుండా మరో క్రేజీ పాన్ ఇండియా కాంబో తెరమీదకు వచ్చింది. బాలీవుడ్ సూపర్‌స్టార్ షారుఖ్ ఖాన్, దర్శకుడు సుకుమార్ కలిసి ఒక ప్రాజెక్ట్ చేయబోతున్నారని ప్రస్తుతం వార్తలు వైరల్ అవుతున్నాయి. వీరిద్దరు కలిసి ఒక పాన్ ఇండియా ప్రాజెక్ట్ కోసం చేతులు కలపబోతున్నట్లు సోషల్ మీడియాలో టాక్ వినిపిస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే సుకుమార్ పేరు బాలీవుడ్‌లో మారుమోగడం ఖాయం. రూరల్ విలేజ్ బ్యాక్‌డ్రాప్ కథతో ఈ సినిమా రాబోతుండగా.. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను తెరకెక్కించబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు ఈ సినిమాలో షారుఖ్ ఖాన్‌ను విలన్ పాత్రలో చూపించే ఆలోచనలో సుకుమార్ ఉన్నట్లు సమాచారం. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## మహేష్‌బాబు సినిమాలో ప్రియాంకచోప్రా క్యారెక్టర్ లీక్..?

దర్శకధీరుడు రాజమౌళి, మహేష్ బాబు కాంబోలో ప్రస్తుతం ఎస్ఎస్ఎంబి29 అనే చిత్రం స్లో అండ్ స్టడీగా చిత్రీకరణ జరుపుకుంటుంది. ఒడిశాలో ఈ మూవీ షూటింగ్ జరుపుకుంటున్నట్టు తెలుస్తుండగా, అక్కడ షూట్ ప్రారంభించిన మొదటి రోజే ఓ వీడియో లీక్ అయింది. జక్కన్న తీసిన సీన్స్ అన్ని లీక్ కావడంతో ఆయన షూటింగ్‌లో ఇప్పుడు చాలా స్ట్రిక్ట్ యాక్షన్ అమలు చేస్తున్నట్టు తెలుస్తుంది. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి ఓ వార్త నెట్టింట హల్‌చల్ చేస్తుంది. ఇందులో ప్రియాంక చోప్రా ముఖ్య పాత్ర పోషిస్తుండగా, ఆమెని నెగెటివ్‌గా జక్కన్న చూపించబోతున్నట్టు సమాచారం. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ఎవరనేది ఇంకా అధికారిక ప్రకటన రాని నేపథ్యంలో ఇప్పుడు ఈ వార్త సోషల్ మీడియాని షేక్ చేస్తుంది. రాజమౌళి సినిమా అంటే ట్విస్ట్‌లు మాములుగా ఉండవు. ఏది చేసిన కూడా అది సంచలనమే అవుతుంది. ప్రస్తుతం నెట్టింట చక్కర్లు కొడుతున్న ఈ వార్తలలో నిజమెంత ఉందనేది తెలియాల్సి ఉంది. ఇక రాజమౌళి తన సినిమా షూటింగ్ జరుగుతున్నప్పుడు కేవలం నటన, టెక్నికల్ అంశాల్లోనే కాకుండా సెట్ లో క్రమశిక్షణ మరియు పర్యావరణంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారనే విషయం మనకు తెలిసిందే. ఇది మరో సారి వెల్లడైంది. మహేష్ తో షూటింగ్ చేస్తున్న ఆ లోకేషన్ లో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేదించారు. కఠిన నిబంధనలతో షూటింగ్ ఈ మూవీ సెట్ లో రాజమౌళి అమలు చేస్తున్నట్లు తెలుస్తుంది. హీరో మహేష్ బాబుకు ఇద్దరూ ప్రియాంక చోప్రా కు ఇద్దరు అసిస్టెంట్లకు మాత్రమే లొకేషన్లో పర్మిషన్ ఇవ్వగ మిగతా ఆర్టిస్టులకు ఒక్కొక్కరికి ఒక అసిస్టెంట్ మాత్రమే అనుమతిచ్చారట జక్కన్న. నిజానికి ప్రియాంక చోప్రా కు మేకప్ మరియు వ్యక్తిగత సహాయకులుగా దాదాపు 13 మంది ఉంటారు కానీ ఈ సెట్లో కేవలం ఇద్దరికీ మాత్రమే అనుమతి ఇవ్వడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ ఒడిశా లోని కోరాపూట్ జిల్లాలో జరుగుతుంది.

